

# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సిందూర / సంపుటి : 05 / సంచిక : 1 / ఆగస్టు - 2017 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

1947 70th 2017
Indian Independence Day

సమాజంలోని అన్ని రకాల అసమానతలను తొలగించాలనే సంకల్పంతో... స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం, సామ్యవాదం పునాదులతో ఏర్పడి... ప్రపంచంలోనే అతి పెద్ద దేశంగా అవతరించింది మన భారతదేశం

## నాలుగు వసంతాల ప్రస్థానం... నలుచెరుగులకు సమాచారం...

4th ANNIVERSARY

సుశ్రుత సేవలలోనే కాదు ఆరోగ్య జీవనానికి సమాచార స్రవంతిగా.....

> "స్వర్ణపథకం గెలిచాక తోడ్పాటు నందించడం కాదు... ఆ సహాయమేదో పోటీలకు ముందే అందితే అంతా బాగుంటుంది. ఇదే సూత్రాన్ని తు.చ తప్పక పాటిస్తూ... ఆరోగ్యసేవలకే ప్రాముఖ్యం కల్పించాలన్న మానవీయ స్ఫూర్తికి పెద్దపీట వేసింది-నారాయణ హాస్పిటల్స్."



ఆరోగ్య సమస్యలు... స్పందించాల్సిన తీరు తెన్నులను ఉటంకిస్తూ... గత నాలుగేళ్ళ క్రితం మొగ్గతొడిగిన "వైద్య నారాయణం" ఆరోగ్య సమాచార స్రవంతి ప్రతి నెల సరికొత్త సమాచారంతో సర్వజనావళి అవగాహన కోసం అంకితమైంది. స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వంటి 25 ప్రత్యేక విభాగాలు, సాధారణ ఇంటెన్సివ్ కేర్ పడకలు, ఆపరేషన్ థియేటర్లు, బ్లడ్ బ్యాంక్, 24 గంటల ఎమర్జెన్సీ, ఐ.సి.యు ఆన్ వీల్స్ అంబులెన్స్ సౌకర్యాలతో రాష్ట్రంలోనే గొప్ప హాస్పిటల్‌గా గుర్తింపు పొందిన నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో విడుదలవుతున్న వైద్యనారాయణం మాసపత్రిక 7 ఉప శీర్షికల ద్వారా ఆరోగ్య సమస్యలు - నివారణ పద్ధతులు వైద్యుల సలహాలు, శస్త్ర చికిత్సలపై సంపూర్ణ అవగాహనను వృద్ధిచేస్తూ.... సర్వజనావళి అభిమానమే కాదు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల పెద్దల ప్రశంసలను అందుకుంది.

### వైద్య నారాయణం ప్రస్థానంపై ప్రముఖుల మనోగతం



**డా॥ సి. వరసుందరం**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఈ పత్రికలో వస్తున్న రీసెంట్ అప్‌డేట్స్ డాక్టర్లకు చాలా బాగా ఉపయోగపడుతున్నాయి, అలాగే వైద్య రంగంలో ఉన్న ఇతర సిబ్బందికి కూడా ఎంతో ఉపయోగపడుతుంది. చాలా విలువైన వైద్య సమాచారాన్ని ఈ పత్రిక ద్వారా అందిస్తున్నారు. ఈ పత్రికలో వస్తున్న శీర్షికలు తెలుసుకుందాం, శస్త్రవిజయాలు, ప్రశ్నకు సమాధానం వలన సామాన్య ప్రజలకు కూడా జబ్బుల గురించి మంచి అవగాహన లభిస్తుంది. ఈ పత్రిక నాలుగు వసంతాలు పూర్తిచేసుకుని 5వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వైద్యనారాయణంకు శుభాకాంక్షలు.



**డా॥ సి. దయాకర్,** జిల్లా కో-ఆర్డినేటర్
డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్ట్
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

వైద్యనారాయణంలో నారాయణ హాస్పిటల్‌లోని డెవలెప్‌మెంట్స్ తోపాటు వైద్యపరంగా వస్తున్న ఆధునిక శస్త్రచికిత్సా విధానాలు గురించి చాలా చక్కగా తెలియజేయడం జరుగుతుంది. డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవా పథకం ద్వారా ఉచితంగా జరుగుతున్న ఆపరేషన్స్‌ను ఈ పేపర్ ద్వారా తెలియజేయడం అభినందనీయం. స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా సాదారణంగా వచ్చే వ్యాధులు దాని అనుమానాలను నివృత్తి చేయడం (ప్రశ్న-సమాధానం) శీర్షిక ద్వారా సగటు మనిషికి చాలా బాగా ఉపయోగపడుతుంది. ఐదవ వసంతంలోకి అడుగుపెడుతున్న వైద్య నారాయణం కు డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా శుభాభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను.



**డా॥ ఐ. అనిల్‌కుమార్ రెడ్డి**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఈ పత్రిక సంపూర్ణ ఆరోగ్య సమాచార మాస పత్రిక. చీఫ్‌పాట్రన్ డా॥ పి.సింధూర గారిని ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా శాఖ తరపున మనస్ఫూర్తిగా ప్రశంసిస్తున్నాను. ఎంతో విలువైన ఆరోగ్య సమాచారాన్ని ఉచితంగా అందిస్తున్నారు. ఈ పత్రికలో వచ్చే ప్రశ్నకు సమాధానం, తెలుసుకుందాం, శస్త్రవిజయాలు, యాంత్రిక అద్భుతాల వంటి శీర్షికల వలన సామాన్య ప్రజలు కూడా ఆరోగ్యం గురించి అవగాహన పెంచుకునేందుకు దోహదపడుతున్నాయి. 5వ వసంతంలోకి అడుగుపెడుతున్న వైద్య నారాయణంకు శుభాకాంక్షలు.

**మీ ఆత్మీయతే మా బాధ్యతను పెంచింది... డా॥ శ్రీరాం సతీష్**

*వివిధరకాల వ్యాధులకు వైద్యం అందించి వ్యాధి గ్రస్తుణ్ని సాధారణ స్థితికి తీసుకు రావడం ఎంత సహజమో రోగికి ఆ వ్యాధి గురించి పూర్తి అవగాహన కల్పించడం కూడా అంతే సహజం. ఈ పరిణామంలో ప్రవేశపెట్టబడినదే వైద్య నారాయణం సమాచార స్రవంతి వ్యాధుల గురించేకాదు.. శస్త్రచికిత్సలు, అవసరమయ్యే యాంత్రిక పరికరాలు... స్పందనలు ఇలా ఏడు ఉపశీర్షికల ద్వారా గత 4 సం॥ల క్రితం ప్రజలకు పరిచయమైన సమాచార స్రవంతిని ఆత్మీయంగా ఆదరిస్తున్న ప్రతి పాఠకుడికి ప్రత్యేక కృతజ్ఞతలు.*

*మీ ప్రోత్సాహ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా విలువైన ఆరోగ్య సమాచారాన్ని నిబద్ధతతో మీ ముందుంచుతామని తెలియజేస్తూ..*



డా॥ శ్రీరాం సతీష్, M.S. FAGE
DIP in Laproscopy (France)
Professor & HOD Dept. of Sugery
Addl. Medical Superintendent
NARAYANA HOSPITAL

2వ పేజీలో... న్యూరో వైద్యుల నైపుణ్యం శస్త్ర విజయం
3వ పేజీలో... తల్లిపాలే బిడ్డకు రక్షణ కవచం
4వ పేజీలో... సర్జరీలపై అపోహలను పోగొట్టే సూచన
5వ పేజీలో... కొత్తబలగం... ప్రముఖుల మనోగతం
6వ పేజీలో... వైద్య ఆచార్య సంక్షిప్త సమాచారం

# తల్లిపాలే బిడ్డకు రక్షణ కవచం....



బిడ్డ పుట్టిన తొలిగంట నుండే తల్లిపాలు ఆరంభించడం చాలా ఉత్తమం ఈ సమయంలో వచ్చే ముర్రుపాలు బిడ్డకు రక్షణ కవచంలాంటివి. ఈ పాలలో శిశువులకు ఆవశ్యకమైన పోషకాలు, యాంటీ బోడీలు కూడా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో తోడ్పడుతూ... ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతాయి. ఎదిగే పిల్లలకు ఏ దశలో అవసరమయ్యే పోషకాలు ఆవయసులో అందించగలిగితే చక్కటి ఆరోగ్యంతో ఎదుగుతారు. బిడ్డ ఆరోనెలవరకు తల్లిపాలు కీలకం.

కాబట్టి పిల్లల పోషణపై పుట్టినప్పటి నుండి దృష్టిపెడుతూ జాగ్రత్తగా మసలుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా తల్లులకు వీటిపై సరైన అవగాహన ఉండటం అవసరం.

- తల్లి పాల ఆవశ్యకత గురించి తల్లులకు అవగాహన కలిగించాలి.
- తల్లి పాల వలన కలిగే లాభాలను తల్లికి వివరించాలి.
- గర్భవతి నుంచి బాలింతగా మారే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- గర్భవతులు పోషక ఆహారము, సమతుల్య ఆహారము తప్పనిసరిగా తీసుకోవాలి.

### గర్భవతిగా ఉన్నపుడు.....

- రొమ్ములను ఆరోగ్యంగా చూసుకోవాలి, రొమ్ముల పరిమాణము, రొమ్ములపై ఎలాంటి గడ్డలు, రొమ్ముల కొనలు చీలినట్లు ఉండడం తదితర జాగ్రత్తలు పాటించడం
  రొమ్ముల పరిశుభ్రత మరియు తల్లి పాల వల్ల లాభాలను వివరించాలి.

### బాలింత తీసుకోవలసిన జాగ్రత్తలు

- సాధారణ కాన్పు జరిగిన తర్వాత ఒక గంటకు. సిజేరియన్ కాన్పు తర్వాత 4 నుండి 6 గం॥లకు తల్లి పాలిచ్చేలా చూడాలి.
- మొట్టమొదట వచ్చే తల్లిపాలలో "కొలాస్టం" ఉండటం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.
- బిడ్డకు తల్లి పాలిచ్చిన ప్రతిసారి రొమ్ములను శుభ్రం చేసుకోవాలి.
- తల్లి బిడ్డకు మొదటి 24 గం॥లలో ప్రతి రెండు మూడు గంటలకు ఒకసారి తర్వాత ప్రతి 3-4 గం॥ల వ్యవధిలో ఒకసారి పాలివ్వాలి.
- బిడ్డ మొదటి వారం తరువాత బిడ్డ అవసరాన్ని బట్టి తల్లి తన ఆహారాన్ని (పోషక) ద్రవ పదార్ధంలో తీసుకోవాలి.
- బిడ్డకు ఎప్పుడు ఆకలి వేసినా తల్లి పాలు ఇవ్వాలి.
- బిడ్డకు తల్లి పాలు ఎన్నిసార్లయినా ఇవ్వవచ్చు.

### బిడ్డకు తల్లి పాలు ఇవ్వటానికి (మళ్లీ మళ్లీ) ఎంత సమయం తీసుకోవాలి?

- 5 నుంచి 10 నిమిషాల సమయం చాలు.
- తల్లి బిడ్డకు పాలు ఇచ్చిన తరువాత బిడ్డను నిలబెట్టునట్లు ఉంచాలి (పడుకోబెట్టకూడదు)
- బిడ్డకు తల్లి ఒక రొమ్ము నుంచి పాలు ఇచ్చిన తరువాత మరియొక రొమ్ము నుంచి పాలు ఇవ్వవలసి వస్తే కొంత విశ్రాంతి అవసరం. రాత్రి సమయంలో పాలు ఇవ్వవలసి వస్తే 4 నుంచి 5 గం॥ల లోపు విశ్రాంతి ఇవ్వాలి.
- తల్లి పాలు తరచూ ఇవ్వటం వల్ల బిడ్డకు, తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుంది.
- బిడ్డకు తల్లి పాలు ఇచ్చేటపుడు తల్లి (రొమ్ము) నిప్పల్ బిడ్డ నోటికి పూర్తిగా అందేలా అందించడం వలన బిడ్డ పాలు ఎక్కువగా తీసుకోవడానికి వీలు కలుగుతుంది. (పాలు ఎక్కువుగా ఉత్పత్తి అగును)
- తల్లి పాలు ఇచ్చేటపుడు బిడ్డ యొక్క చెవి, భుజం మరియు నడుము భాగం ఒకే వైపు ఉండేలా చూసుకోవాలి.
- సిజేరియన్ చేసుకున్న తల్లి పాలు ఇచ్చేటపుడు తగు జాగ్రత్తలు పాటించాలి.

### తల్లికి పాలు ఒక రోజుకి ఎంత ఉత్పత్తి అవుతుంది ?

- మొదటి 3 రోజుల వరకు 100 మి.లీ/24గం॥ మరియు 10వ రోజు నాటికి 150 మి.లీ/24గం॥ పెరుగతాయి.
- తల్లి పాలు సరిపోనప్పుడు వేడి నీళ్లను బిడ్డకు అప్పుడప్పుడు త్రాగించాలి.

### ఎప్పటి వరకు తల్లి పాలు తాగించాలి ?

- 6 నెలల వరకు ఖచ్చితంగా తాగించవలెను
- రెండు సంవత్సరముల వరకు తాగించవచ్చు.



డా॥ లావణ్య, గైనకాలజిస్ట్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్స విభాగం
నారాయణ హాస్పిటల్



డా॥ భువనేశ్వరి, గైనకాలజిస్ట్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్స విభాగం
నారాయణ హాస్పిటల్

- తల్లి పాలు ఇచ్చేటపుడు ఎటువంటి ఆహారం పెట్టకూడదు, ఆహారం పెట్టేటపుడు పాలు ఇవ్వకూడదు. ఏదైనా ఒకటే చేయాలి.

### తల్లి పాలు ఇచ్చేటపుడు వచ్చే సమస్యలు

- తల్లి పాలు ఇచ్చే సమయంలో ఎదైనా రొమ్ముకు సంబంధించిన వ్యాధి ఉన్నట్లయితే తాత్కాలికంగా పాలు ఇవ్వడం ఆపాలి.
- మానసిక ఒత్తిడి (వేదన) ఉన్నపుడు పాలు సవ్యంగా ఇవ్వలేరు.
- రొమ్ము నందు పాల ఉత్పత్తి తక్కువగా ఉన్నపుడు ఇవ్వకూడదు.
- మందులు

### బిడ్డకు సంబంధించిన సమస్యలు

- పుట్టుకతో బరువు తక్కువగా ఉన్నపుడు
- నెలలు తక్కువగా పుట్టిన పిల్లలు
- శ్వాస కు సంబంధించిన వ్యాధులు
- ముక్కుకి సంబంధించిన వ్యాధి (గాలి పీల్చడం)

### తల్లి పాలు ఇచ్చే సమయంలో చిన్న పిల్లల వైద్యులను ఎప్పుడు సంప్రదించాలి.

- బిడ్డ యొక్క ఎదుగుదల తక్కువగా ఉన్నపుడు
- బిడ్డ పాలు తాగటానికి మధ్యలో ఏడవడం.
- మూత్ర విసర్జన సరిగా లేక పోవడం.
- మూత్రం రంగు మారడం మరియు తక్కువగా పోవడం.

## ప్రశ్న - సమాధానం

ప్ర : 28 సంవత్సరముల యవ్వనస్తుడు కళ్ళలో పుసులు ఎక్కువ వస్తున్నాయని, మూత్రములో చీము వస్తుందని, కళ్ళు ఎరుపెక్కి చెవి ముందర గ్రంధులు వాస్తున్నాయని అంటున్నాడు దీనికి పరిష్కారం ఏమిటి?

జ : ఇది **Gonococcal Conjunctivitis** ఇది సుఖవ్యాధులు గల వారిలో ఎక్కువుగా కనిపిస్తుంది. సుఖవ్యాధిని పెన్సిలిన్ ఇంజక్షన్ ద్వారా కానీ అజిత్రోమైసిన్ 1 గ్రా ఇంజక్షన్ కానీ వాడి తగ్గించుకోవాలి కంటిలో **Erythromycin ointment** లేదా **Crystalline Penicillin eye drops** వాడి తగ్గించుకోవాలి అతని జీవిత భాగస్వామి కూడా వాడాలి.

ప్ర : 30 సంవత్సరముల వెల్డింగ్ పని చేసే వ్యక్తికి కంట్లో నలుసు పడి, ఎరుపెక్కడం, వెలుతురు చూడలేక పోవడం కంటి నుండి నీరు కారడం వంటివి జరుగుతున్నాయి దీనికి పరిష్కారం?

జ : దీనిని **Photophthalmia** అంటారు. వెల్డింగ్ లైటు కిరణాలు కంటి నల్లగుడ్డు పై పొరు కాల్చివేయడం వలన వస్తుంది దీనికి యాంటిబయాటిక్స్ మరయు టియర్ డ్రాప్స్ వాడాలి. తీవ్రతను బట్టి **Cycloplegics** వాడుకోవాలి.

ప్ర : 12 సంవత్సరముల వయస్సు గల పాఠశాలకు వెళ్ళే బాలిక కంట్లో పుసులు కట్టడం, ఎరుపెక్కడం, నీరుకారడం వంటి లక్షణాలతో స్కూలునుండి ఇంటికి వచ్చింది ఇటువంటి లక్షణాలే తన పాఠశాలలో ఉన్నాయని తెలిపింది ఇది కండ్లకలకేనా ?

జ : అవును దీనినే **Madras Eye** అనికూడా అంటారు. ఎరుపు, పుసులు కట్టడం తగ్గినతర్వాత స్కూలుకు పంపవచ్చును. ఇది వైరస్ లేదా బ్యాక్టీరియా వలన రావచ్చు. **Prophylactic** గా ఇచ్చి కార్నియల్ అల్సర్ రాకుండా నిరోధించవచ్చును



డా॥ వివేక్ ప్రవీణ్
ఆప్తమాలజిస్ట్
కంటి వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

ప్ర : మసక కాంతిలో చదివితే చూపు దెబ్బతింటుందా?

జ : మసక కాంతి కంటిచూపును దెబ్బతీయదు. అయితే కళ్ళు త్వరగా అలసిపోయేలా చేస్తుంది. పుస్తకం చదివేటప్పుడు కాంతి మన భుజాలపై కాకుండా నేరుగా పేజీ మీద పడేలా చూసుకోవడం మంచిది. ఇందుకు బల్లమీదపెట్టుకునే లైటు బాగా ఉపయోగం.

ప్ర : పొద్దస్తమానం కంప్యూటర్ తెరను చూడడం కళ్ళకు మంచిది కాదా?

జ : కంప్యూటర్ వాడినంతమాత్రాన కళ్ళేమి దెబ్బతినవు అయితే పొద్దస్తమానం కంప్యూటర్ తెర చూస్తే కళ్ళపై ఒత్తిడి పడుతుంది. త్వరగా అలసిపోతాయి ఎక్కువ సేపు కంప్యూటర్‌ను వాడేవారు అంతగా కనురెప్పలను ఆడించరు. దీంతో కళ్ళు పొడిబారడం అసౌకర్యం కలుగుతాయి. కాబట్టి కళ్ళు చెదరని విధంగా తెర ప్రకాశాన్ని సరిదిద్దుకోవడం, ప్రతి 20 ని॥లకు ఒకసారి కళ్ళకు విశ్రాంతి ఇవ్వడం తరచుగా కను రెప్పలను ఆడించడం చేస్తుండాలి.

## వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ కె. ప్రసన్న పూర్ణ |
| స్వస్థలం | : | గుంటూరు, ఆంధ్రప్రదేశ్ |
| ఎంబీబీఎస్ | : | కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు (1979) |
| డి.జి.ఓ | : | గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు (2002) |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ప్రొఫెసర్ గా మొత్తం 14 సంవత్సరములు. |
| ప్రస్తుతం | : | ప్రొఫెసర్‌గా నారాయణ హాస్పిటల్ నెల్లూరులో. |
| ఎగ్జామినర్ | : | తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లోని వివిధ విశ్వవిద్యాయలయాలో |
| సభ్యత్వం | : | ఇండియన్ చెస్ట్ సొసైటిలో జీవిత కాల సభ్యులు. |
| నినాదం | : | "Tobacco (One Substance Several Diseases)" |




స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్ !
అన్నిరకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!
ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...
7288889696

నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

- అన్ని స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ
- ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
- అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్
- 24 గంటలు ఫార్మసీ సేవలు
- ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజీస్

Day Clinics (9 am to 6 pm)





నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్
16-2-227, గాంధీనగర్, పొగతోట, నెల్లూరు.
ఫోన్ : 0861-2358999, 2358912, 7288889689



ఎంతో మంది నవమాసాల తల్లులు...
అప్పుడే గర్భం దాల్చిన అమ్మలు...
మొదటసారి తల్లి అయిన అమ్మాయిలు...
ఆరోగ్యవంతమైన బోసినవ్వులు పూయిస్తు చిన్నారులు...
అందరి ఇంటి ఆనందాలమూట,
అందరినోట ఒకే మాట...

నారాయణ మాతృసేవా పథకం
అమ్మతనానికి కమ్మనైన పథకం
పూర్తి వివరములకు సంప్రదించండి Cell : 9490166055


### నారాయణ వైద్యశాలలోని విభాగాలు

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



పడకలు : 1,440
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

#### స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

#### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనెటాలజి

సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)